GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 269 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 28-03-2025 | పేజీలు : 3

## కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందలేదు

### -సీఎం పినరయి విజయన్



**టీ మీడియా, మార్చి 27,వయనాడ్ :** కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడి భారీగా ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లిన ఘటన పెను విషాదం నింపిన విషయం తెలిసిందే. దీంతో అక్కడి బాధిత కుటుంబాల పునరావాసం కోసం నిర్మించనున్న మోడల్ టౌన్‌షిప్‌నకు కేరళ సీఎం పినరయి విజయన్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వయనాడ్ బాధితులకు పునరావాసం కోసం కేంద్రం నుంచి ఇప్పటివరకు ఆర్థిక సాయం అందలేదని వెల్లడించారు. పునరావాస పనులకు కేవలం రుణం మాత్రం అందిందని.. అదీ తగినంతగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాసం కోసం కేంద్రం తన మూలధన పెట్టుబడి పథకం నుంచి దాదాపు రూ.529.50 కోట్ల రుణం మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా విజయన్ ప్రస్తావించారు. కేంద్రంతో తమకు ఉన్న గత అనుభవాల నుంచి ఇంకేమీ ఆశించలేమన్నారు.

# ప్రతీకార రాజకీయాలు చేస్తే కేటీఆర్ జైలులో ఉండేవారు



- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి
- పెద్దాయనను బతకనీయండి

**టీ మీడియా, మార్చి 27,హైదరాబాద్ బ్యూరో :** తాము కక్షపూరిత రాజకీయాలు చేయాలనుకుంటే కేటీఆర్ ఇప్పటికే చంచల్‌గూడ జైలులో ఉండేవారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అసెంబ్లీలో ఆయన బడ్జెట్?పై చర్చకు సమాధానం ఇచ్చారు. అనుమతి లేకుండా ఎవరైనా డ్రోన్ ఎగరవేస్తే రూ.500 జరిమానా విధిస్తారని, డ్రోన్ ఎగరవేశారని ఒక ఎంపీ మీద కేసు పెట్టి చర్లపల్లి జైలులో వేశారని గుర్తు చేశారు. రూ.500 జరిమానా వేసే కేసులో తనను జైలులో పెట్టి వేధించారని ఆరోపించారు. తన బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిలుపై వచ్చి వెళ్లానని గుర్తు చేసుకున్నారుతాను కూడా అలా ప్రతీకార రాజకీయాలు చేయదలిస్తే ఇప్పటికే కొందరు జైలులో ఉండేవారని అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌కు జైలులో డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు కట్టించి ఇస్తానని అన్నానని గుర్తు చేశారు. కానీ అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్ష రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని, కేటీఆర్, కేసీఆర్‌ను జైలులో వేయాలని చాలామంది మమ్మల్ని అడుగుతున్నారని అన్నారు.వరి వేస్తే ఉరే అని స్వయంగా సీఎం బెదిరించారని, తాము మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33 వేల కోట్లు ఖర్చు చేశామని, గత ప్రభుత్వం పదేళ్లలో చేయని పనులు మేం పది నెలల్లో చేశామని పేర్కొన్నారు. వడగళ్ల వానతో పంట నష్టం జరిగితే గత ప్రభుత్వం ఏనాడు పరిహారం చెల్లించలేదని, వడగళ్ల వానతో పంట నష్టం జరిగితే గత ప్రభుత్వం ఏనాడు పరిహారం చెల్లించలేదని ఆరోపించారు.

### 57,946 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం

2014లో తెలంగాణ ఏర్పడిన రోజు రాష్ట్ర అప్పు రూ.72 వేల కోట్లని, కార్పోరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేలో కోట్ల అప్పని గుర్తు చేశారు. ఈ పదేళ్లలో ఎఫ్ఆర్‌బీఎం అప్పులే రూ.3.50 లక్షల కోట్లు దాటిందని, తమకు అధికారం అప్పగించేనాటికి ఉన్న అప్పు రూ.6.69 లక్షల కోట్లని తెలిపారు. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారని, కేసీఆర్ దిగిపోయే నాటికి అన్ని అప్పులు కలిపితే రూ.8.19 లక్షల కోట్ల అప్పు ఉందని అన్నారు.తాము 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్లు అప్పు చేశామని, కొత్తగా చేసిన అప్పులో రూ.1.53 లక్షల కోట్లు పాత అప్పులకే చెల్లించామని చెప్పారు. కూలిపోయిన కాలేశ్వరానికి కూడా రూ.5వేల కోట్లకు పైగా చెల్లించామని, గత ప్రభుత్వం చేసిన అప్పుల చెల్లింపులకే వచ్చే ఐదేళ్లలో రూ.6 లక్షల కోట్ల అప్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. నోటిఫికేషన్లు వేయటం, కేసులు వేసిన నియామకాలు నిలిపివేయటం గత ప్రభుత్వం చేసిన పని అని, ఈ ప్రభుత్వం 15 నెలల్లోనే 25 శాఖల్లో 57,946 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు.

### మేడిగడ్డ మూడేళ్లకే కూలింది

గత సీఎం డాక్టర్, ఇంజినీర్, డిజైనర్ తానే అంటూ కాళేశ్వరం కట్టారని ఎద్దేవా చేశారు. సీనియర్లు ఇంజినీర్లు చెప్తే కూడా వినకుండా మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించారని, ఇంజినీర్లు చెప్తే వినకుండా నిర్మించిన మేడిగడ్డ మూడేళ్లకే కూలిందని, ఏడో వింత అని గొప్పగా చెప్పుకుంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయిందని అన్నారు. ఇప్పుడు నీళ్లు నిలిపితే మొత్తానికే కూలుతుందని జాతీయ డ్యామ్ సేఫ్టీ నిపుణులు చెప్తున్నారని తెలిపారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే రాష్ట్రంలో వరి దిగుబడి పెరిగిందని కొనియాడారు. కాంగ్రెస్ ఘనతలను బీఆఎర్ఎస్ ఘనతగా చెప్పుకోవటం సిగ్గుచేటని వెల్లడించారు.పరిహారం పెంచాలని మాత్రమే ధర్నాలు చేశా : మల్లన్నసాగర్ కింద రైతులు ఆందోళన చేయలేదా? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారని ఆరోపించారు. ప్రాజెక్టుల వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ వేద్దామా? అని నిలదీశారు. కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసింది నిరూపిస్తానని, ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకుని కేసీఆర్, వాళ్ల బంధువుల భూములు తప్పించారని ఆరోపించారు. తాను భూసేకరణను వ్యతిరేకించలేదని, పరిహారం పెంచాలని మాత్రమే ధర్నాలు చేశానని గుర్తు చేశారు. కమీషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారని, రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టారని, కమీషన్ల కోసం రూ.లక్ష కోట్ల నిధులతో కాళేశ్వరం చేపట్టారని అన్నారు.

### పెద్దాయనను బతకనీయండి

కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారని, కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని తెలిపారు. మూసీని పునరుద్ధరించాలా వద్దా? విపక్షాలు చెప్పాలని, మెట్రోరైలు విస్తరించాలా వద్దా చెప్పాలని, ఆర్ఆర్ఆర్‌కు రేడియల్ రోడ్లు నిర్మించాలా వద్దా చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వ స్కూల్‌లో చదివిన వ్యక్తి సీఎం అయితే ఓర్వలేక పోతున్నారని, నాలుగు ఇంగ్లీష్ ముక్కలు ఎక్కువ వచ్చినంత మాత్రాన గొప్ప కాదని అన్నారు. పెద్దాయన కుర్చీ కోసం మీలో మీరే కొట్లాడవద్దని అన్నారు. పెద్దాయనను ఖతం చేసి ఆయన కుర్చీలో కూర్చుందామని చూడొద్దని, పెద్దాయనను నాలుగు కాలాలు బతకనీయండని తెలిపారు.

## రహదారికి అడ్డంగా ప్రహరీ

### స్థానికుల ఫిర్యాదుతో నేలమట్టం చేసిన హైడ్రా



**టీ మీడియా, మార్చి 27,రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని అల్మాస్‌గూడలో హైడ్రా బుల్డోజర్లతో విరుచుకుపడింది. అక్కడి బోయపల్లి ఎంక్లేవ్ కాలనీలో రహదారికి అడ్డంగా ప్రహరీని నిర్మించారని స్థానికుల ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణాలను తొలగించారు. బోయపల్లి ఎంక్లేవ్ కాలనీ లేఅవుట్‌లో దాదాపు సగం ప్లాట్లను కలుపుతూ నిర్మించిన ప్రహరీతో ఇతర ప్లాట్ల యజమానులు వెళ్లేందుకు రహదారి లేదు. దీంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని హైడ్రా దృష్టికి తీసుకొచ్చారు.హైడ్రా అధికారులతో వాగ్వాదం : దర్యాప్తు చేసిన హైడ్రా గ్రామ పంచాయతీ లే అవుట్, బోయపల్లి ఎంక్లేవ్ లే అవుట్లను పరిశీలించి రహదారికి అడ్డంగా మూడు చోట్లు నిర్మించిన ప్రహరీని తొలగించారు. లేఅవుట్ ప్రకారం 240 గజాల మేర ఉండాల్సిన పార్కును కబ్జాల నుంచి హైడ్రా విడిపించింది. తొలగింపు సమయంలో హైడ్రా అధికారులకు, భూ యజమానులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. స్వల్ప ఉద్రిక్తత పరిస్థితి నెలకొనడంతో ఇన్‌స్పెక్టర్ తిరుమలేశ్ అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

### క్రిమినల్ కేసులు బుక్ చేస్తాం

హైదరాబాద్ నగర శివారు శంషాబాద్ మండలం తొండుపల్లి చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అనంతరం మాట్లాడిన ఆయన చెరువు వద్ద ప్రభుత్వ భూమి ఆక్రమణకు పాల్పడ్డ వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాల్లో హోర్డింగులు ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. హోర్డింగులు ఏర్పాటు చేసినవన్ని తొలగిస్తామని తెలిపారు.

# తెలంగాణ బూతుపిత రేవంత్‌రెడ్డి

### -బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్



**టీ మీడియా మార్చి 27 , హైదరాబాద్ బ్యూరో :** ఎవరేమన్నా తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని, తెలంగాణ బూతుపిత రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ అభివర్ణించారు అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటు అనేది 1952 నుంచి కొనసాగుతూ వస్తోందని అన్నారు. చివరగా 2001లో నాటి ఎన్డీయే ప్రభుత్వం 3 రాష్ట్రాలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఝూర?ండ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ రెండున్నర దశాబ్దాల్లో ఇంకా బాలారిష్టాలు అధిగమించలేదని, ఇటీవలే సెక్రటేరియట్, అసెంబ్లీలు కట్టుకున్నారని తెలిపారు.అగ్రగామిగా తెలంగాణ నిలబడింది : ఏర్పడిన మొట్టమొదటి దశాబ్ద కాలంలోనే మెరుపు వేగంతో దూసుకెళ్లింది మన తెలంగాణే అని, స్వల్ప సమయంలో ఇంత ప్రగతి సాధించడం మనందరికి గర్వకారణమని వెల్లడించారు. గత పదేళ్లలో అభివృద్ధి పథంలో మెరుపు వేగాన్ని ఆవిష్కరించి తెలంగాణను అగ్రగామిగా కేసీఆర్ నిలబెట్టారని కొనియాడారు. పరిపాలనలో కొత్త ఒరవడిని, ప్రణాళికల రూపకల్పనలో సరికొత్త పంథాను అనుసరించామని, 2014 నుంచి 2022 వరకు వృద్ధి రేటు తీసుకుంటే 17.57 శాతంతో అగ్రగామిగా తెలంగాణ నిలబడిందని వివరించారు.

### తెలంగాణ పథకాలను కేంద్రం అనుకరిస్తోంది

తెలంగాణకు మేలు జరగాలని, తెలంగాణ ప్రజలు బాగుండాలని, అధికారంలో ఏ పార్టీ ఉన్నా రాష్ట్రం బాగుండాలన్నదే తమ సంకల్పమని తెలిపారు. పదవులు శాశ్వతం కాదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణ పథకాలను కేంద్రం అనుకరిస్తోందని, తమకు జరిగిన అన్యాయంపై డిప్యూటీ సీఎం మాట్లాడకపోవడం బాధేసిందని అన్నారు.

**మేము కూడా మద్దతిస్తాం :**పార్లమెంటు ఎన్నికల్లో తమ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదని విమర్శించారని గుర్తు చేశారు. తమకు వచ్చిందే సున్నానే మరి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నా కాదా అని నిలదీశారు. పసుపు బోర్డు ప్రకటించి ఆ బోర్డుకు నిధులు కేటాయించలేదని ఆరోపించారు. కొట్లాడకపోతే కేంద్రం నిధులు కూడా ఇవ్వదని, పోరాడాల్సిందేనని చెప్పారు. కేంద్రంతో గట్టిగా మాట్లాడేందుకు తాము కూడా మద్దతిస్తామని అన్నారు.

### రేవంత్‌రెడ్డి ఏం సాధించారు

సత్సంబంధాలు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. ప్రతి పనిలో గత ప్రభుత్వమని తమని విమర్శిస్తున్నవారు కేంద్రంపై ఎందుకు మాట్లాడలేకపోతున్నారని నిలదీశారు. తెలంగాణలోని ప్రముఖ ఆలయాలకు కేంద్రం ఒక్క రూపాయైనా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని, కుంభమేళాకు కేంద్రం నిధులు ఇస్తుందని, సమ్మక సారలమ్మ జాతరకు ఎందుకు నిధులు ఇవ్వరని, మనం అడగకపోతే కేంద్రం నిధులు ఇవ్వదని అన్నారు. తెలంగాణ1 ట్రిలియల్ ఎకానిమీ కావాలంటే ప్రస్తుత ధరల ప్రకరాం 35 ఏళు పడుతుందని, పీఎం రెండు కోట్ల ఉద్యోగాలు, సీఎం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తమన్నారని గుర్తు చేశారు. పీఎం, సీఎం పచ్చి అబద్ధాలు చెప్తున్నారని, కేంద్రంతో సఖ్యత వల్ల రేవంత్‌రెడ్డి ఏం సాధించారని నిలదీశారు.అప్పులపై ఎందుకు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆర్థిక వ్యవస్థ గురించి ఎవరికీ పెద్ద అవగాహన లేదని, 10 ఏళ్ల తర్వాత సకల సౌకర్యాలతో రాష్ట్రాన్ని మీకు అప్పజెప్పామని అన్నారు.

### ఉన్నది సవతితల్లి ప్రేమ మాత్రమే

అద్దెలు చెల్లించకపోవడంతో గురుకుల భవనాలకు తాళాలు వేస్తున్నారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉంటే మేం కూడా చెల్లించాని అన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం కొత్తగా ఇచ్చింది 11 వేల ఉద్యోగాలు మాత్రమేనని, తాము పరీక్షలు నిర్వహించిన వాటికే వీళ్లు నియామక పత్రాలు ఇచ్చారని అన్నారు. గిగ్ వర్కర్లకు రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేస్తామన్నారని, ఇప్పటికీ చేయలేదని, కోటి మంది మహిళలకు రూ.2500 చొప్పున ఇస్తామన్నారని, ఇవ్వలేదని గుర్తు చేశారు. కల్యాణలక్ష్మీ కింద తులం బంగారం కోసం ఎదురు చూస్తున్నారని, దళితబంధు, గిరిజనబంధు కింద రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్నారని ఇవ్వాలని కోరారు. రెండు ఢిల్లీ పార్టీలకు తెలంగాణపై ఉన్నది సవతితల్లి ప్రేమ మాత్రమే నని తెలిపారు.

## కారులో మంటలు

టీ మీడియా, మార్చి 27, హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం కందవాడ స్టేజ్ సమీపంలో ఓ కారులో నుంచి మంటలు చెలరేగాయి. కేసారం గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి చేవెళ్ల నుంచి హైదరాబాద్ వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. డ్రైవింగ్ చేస్తున్న రాజశేఖర్ రెడ్డి ప్రమాదాన్ని గుర్తించి కారులో నుంచి కిందకు దిగిపోయాడు. దీంతో ప్రాణాపాయం తప్పింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు వ్యాపించినట్లు కారు యజమాని తెలిపారు. విషయం తెలియగానే ఘటనాస్థలానికి పోలీసులు చేరుకున్నారు.



## రావడానికి..పోవడానికి ఇదేమైనా ధర్మశాల

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**టీ మీడియా, మార్చి 27,ఢిల్లీ:**ఈ దేశం ధర్మశాల కాదని, ఎవరు పడితే వాడు రావడానికి.. ఎప్పుడు పడితే అప్పుడు పోవడానికి ఇకపై వీలులేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మన దేశానికి ఎవరు వస్తారు.. ఎంతకాలం ఉంటారు, ఎందుకు వస్తారు అనేది తెలుసుకోవడం ముఖ్యం అని అమిత్ షా అన్నారు. లోక్‌సభలో ఇమ్మిగ్రేషన్, విదేశీయుల బిల్లు 2025ను వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు.ఇమ్మిగ్రేషన్ విదేశీ బిల్లుపై లోక్‌సభలో ప్రసంగించిన అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లు తర్వాత ప్రతి విదేశీ పౌరుడికి సమాచారం అందుతుందన్నారు. భద్రతకు ముప్పు కలిగించే వారిని కఠినమైన నిఘా పర్యవేక్షణలో ఉంచుతామన్నారు.

మిగతా 3లో..

## ఊహించని నష్టం జరిగింది

- వైఎస్సార్సీపీ హయాం తప్పు క్షమించరానిది
- సీఎం చంద్రబాబు



**టీ మీడియా, మార్చి 27,పోలవరం:** పోలవరంలో దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్?ను మళ్లీ నిర్మించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. డయాఫ్రమ్‌వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. 2020లో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు 2027 డిసెంబర్‌కు పూర్తయ్యే పరిస్థితికి తీసుకువచ్చారని విమర్శించారు. రాజకీయ కక్షతో రివర్స్ టెండర్ల పేరుతో గత పాలకులు ప్రాజెక్టుపై కక్ష తీర్చుకున్నారని మండిపడ్డారు.పోలవరం సందర్శన అనంతరం చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టుని నిపుణుల కమిటీ పరిశీలించింది. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ మళ్లీ నిర్మించాలి. డిసెంబర్ 31 నాటికి డయాఫ్రమ్‌వాల్ పూర్తి చేస్తాం.

మిగతా 3లో..

## వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా

### -అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ఎం.కె స్టాలిన్



**టీ మీడియా, మార్చి 27,చెన్నై :** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. నేడు ఆయన ఈ బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీవల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నాము' అని ఆయన అన్నారు.

వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు. ఈ బిల్లు జెపిసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహా అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటులో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది. అందుకే వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నేను తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ తెలిపారు.



## భవిష్యత్తులో ఆహార ఉత్పత్తిలో భారత్ అగ్రభాగం

**-మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి**

**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** ఆహార ఉత్పత్తిలో భారతదేశం భవిష్యత్తులో అగ్రభాగాన నిలుస్తుంది. వ్యవసాయ రంగం రాబోవు కాలంలో అన్ని రంగాలకు ఉద్యోగ అవకాశాలుకల్పిస్తుంది. వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల సందర్శించి విద్యార్థినులతో గురువారం ముచ్చటించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి .వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల (పెద్దగూడెం, వనపర్తి) ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వసతుల విషయములో వారు ఎదుర్కొంటున్న సమస్యలు విని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని భరోసా ఇచ్చి రాబోవు కాలంలో మళ్ళీ కె.సి.ఆర్ ప్రభుత్వం వస్తుందని ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయ కళాశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నేను వ్యవసాయ పక్షపాతినని వ్యవసాయ రంగం భవిష్యత్తులో అన్ని రంగాలకు మార్గదర్శనం అవుతుందని బావించి ఇక్కడ మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని అందుకోసం 20ఎకరాల స్థలం కేటాయించి అన్ని వసతులతో అద్భుతమైన కళాశాల నిర్మించాలని కృషి చేశామని కానీ దురదృష్టం ప్రభుత్వం కోల్పోవడం వల్ల అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు. కె.సి.ఆర్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విశేషమైన మార్పులు తీసుకు రావడం వల్ల తెలంగాణ సుభిక్షంగా మారిందని అన్నారు.విద్యార్థినులను పేరు పేరున పరిచయం చేసుకొని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.శరణ్య అనే విద్యార్థి మాట్లాడుతూ మీ కృషివల్ల మేము ఇక్కడ చదువుకుంటున్నామని లేకపోతే తల్లిదండ్రులకు ఆర్థిక భారమై సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని అందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి,బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్,విజయ్ కుమార్,ఉంగ్లం. తిరుమల్,నాగన్న యాదవ్,హేమంత్ ముదిరాజ్,చిట్యాల. రాము,బాగ్యరాజ్,శివ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ

**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**టీ మీడియా, మార్చి 27, మేడ్చల్ :**

బడ్జెట్ 2025 - 26 సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధత, అనుభవలేమితో ప్రజలు అవస్థలు పడుతుంటే ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బిజెపి ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సమర్థిస్తూ వారిని కాపాడుతూ అసెంబ్లీ లోపల బిజెపి, కాంగ్రెస్ పార్టీల దోస్తీపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బిజెపి, కాంగ్రెస్ బంధం పై తీవ్రంగా నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ,కాంగ్రెస్ మొదటి నుండి గల్లీలో కుస్తీ...ఢిల్లీలో దోస్తీ..కాంగ్రెస్ పార్టీకి ఆపద వస్తే బిజెపి ఎమ్మెల్యేలు రక్షణగా నిలుస్తున్నారు. ఇదెక్కడి రాజకీయం ప్రభుత్వాన్ని నిలదీయాల్సింది పోయి ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తారా కాంగ్రెస్ స్క్రిప్టును బిజెపి ఎమ్మెల్యేలు చదివి వినిపిస్తున్నారు.

అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్,బీజేపీ బంధం బయటపడింది. నిన్న అసెంబ్లీలో కాంగ్రెస్,బిజెపి ఎమ్మెల్యేలు ఒక్కటి అయ్యారు. కాంగ్రెస్,బీజేపీ కలిసి బిఆర్ఎస్ పార్టీపై దాడి చేస్తున్నాయి.హరీష్ రావు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక బీజేపీ ఎమ్మెల్యేకు స్క్రిప్టు రాసి ఇచ్చారు.ఇరిగేషన్ పై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పలేక బీజేపీకి స్క్రిప్టు ఇచ్చారు. కాంగ్రెస్రాసి ఇచ్చిన స్క్రిప్టును బీజేపీ కేంద్ర మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు చదువుతున్నారు. కాంగ్రెస్ ఇరకాటంలో పడినప్పుడు బీజేపీసహాయం తీసుకుంటున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకుకేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.బీజేపీ ఎల్పీని కాంగ్రెస్ఎల్పీలో విలీనం చేసుకోండి.ఎన్నికల్లో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులకు అనేక హామీలు ప్రభుత్వం ఇచ్చింది. డీఏలు,పీఆర్సీ ఇస్తామని ఇప్పటి వరకు అమలు చేయలేదు.ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏలు,పిఆర్సీ,రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ఇప్పటికే బిఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జి కోలన్**



**టీ మీడియా, మార్చి 27,మేడ్చల్:**కొంపల్లి మున్సిపాలిటీ జయభేరి పార్క్ బాలాజీ హైట్స్ అపార్ట్మెంట్ నుండి అమర్ తేజ అపార్ట్మెంట్ వరకు సుమారు 27 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో ( సి సి రోడ్డు ) నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు ఈ యొక్క కారిక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్ , మాజీ సర్పంచ్ జమ్మి దేవేందర్,మాజీ ఉప్ప సర్పంచ్ అన్నారం గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి,జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కావాలి గోపాల్ మాజీ వార్డ్ మెంబర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి గోపాల్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ మెంబర్ షాక్ ఇబ్రహీం , అశోక్ రెడ్డి, పూర్ణచందర్ రావు , ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్ ,నవీన్ ముదిరాజ్ , కాలనీ వాసులు గొర్రె వెంకట్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి ,దయాకర్ గుప్తా తదితరులు పాల్గొనారు.



## రోగులకు అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాలి

**౨ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదర్శించారు. గురువారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు కావాల్సిన వసతులపై కలెక్టర్ ఆరా తీశారు. ఆస్పత్రికి వచ్చే బాలింతలు, తల్లులు పిల్లలకి ఫీడింగ్ ఇవ్వడానికి ఒక ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని సూచించారు.ఆస్పత్రిలో ప్రారంభించిన కంటి శస్త్ర చికిత్స విభాగంలో సేవలను మెరుగు పరచాలని కలెక్టర్ సూచించారు. ఎన్ సి డి క్లినిక్ ను, అదేవిధంగా, మైత్రి ట్రాన్స్( ట్రాన్స్ జెండర్) క్లినిక్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా ఖాళీ ప్రదేశాల్లో కొన్ని మొక్కలు నాటించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. సిటీ స్కాన్ ఏర్పాటు కోసం సిద్ధం చేస్తున్న గదిని పరిశీలించి టీజీ ఎస్ ఎమ్ ఐ డి సి ఇంజనీరింగ్ విభాగం డిఈకి పలు సూచనలు చేశారు. అనంతరం, డయాలసిస్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రోగులకు ఏ విధంగా చికిత్స అందిస్తున్నారు. వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.అనంతరం జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో నిర్మాణంలో ఉన్న రెండు లెక్చర్ హాల్స్ ని నెల రోజుల్లోపు పూర్తి చేసి అప్పగించాలని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదే విధంగా హాస్టల్ భవనాలను సందర్శించిన కలెక్టర్ నెలన్నర లోపు పూర్తి చేసి విద్యార్థులకు వసతి కల్పించేందుకు అప్పగించాలని ఆదేశించారు. ఇక అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ మొత్తం ఆగస్టు లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రంగారావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్మయి, ఎన్ సి డి డాక్టర్ రామచంద్ర, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** కొత్తకోట పట్టణం 14 వ వార్డుకి చెందిన నారమన్ శేఖర్ తండ్రి.యన్.గట్టన్న కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం మరణించగా విషయం తెలుసుకున్న జె.ఎస్.రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం అంత్య క్రియల నిమిత్తం మూడు వేల రూపాయలు (3000/-) ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు జే. భక్త రాజు, జె.అమృత రాజు, జే.రమేష్, జే. జయరాజు, జె.సతీష్ రాజు, ఎన్.రవి, బాబు, యన్.చిన బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేసిన

**గిరిజన సంఘాల నాయకులు శివ నాయక్**



**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** హస్తినాపురం డివిజన్ గిరిజన మహిళా కార్పొరేటర్పై అసభ్యకర వ్యాఖ్యలు చేసినందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. అయితే ఇప్పటికీ ఆయనను అరెస్ట్ చేయకపోవడంతో గిరిజన సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాడు ఢిల్లీలోని లోక్ నాయక్ భవన్ లో జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి ఫిర్యాదు పత్రాన్ని అందజేసిన గిరిజన సంఘాల నాయకులు గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్, గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ అశోక్ రాథోడ్, బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర. అధ్యక్షులు శివ నాయక్ , గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లక్ పతి నాయక్ , బంజారా విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుకు స్పందించిన జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ తక్షణమే ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నేతలు మాట్లాడుతూ ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులో సుధీర్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.




## ప్రజా పాలన లో అక్రమ అరెస్టులు

**టీ మీడియా ,మార్చి 27, చిన్న చింతకుంట:** పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలనీ, అసెంబ్లీ ముట్టడి కి హైదరాబాద్ కు వెళ్తున్న చిన్న చింతకుంట మండల సర్పంచ్ లను అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించిన చిన్న చింతకుంట పోలీసులు.ఈ సందర్భంగా మాజీ మండల సర్పంచ్ ల సంఘము అధ్యక్షులు మోహన్ గౌడ్ మాట్లాడుతూపెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాదినర కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటు రాష్ట్రంలో నిత్యం అరెస్టుల పర్వమే కొనసాగుతోంది - పోలీసులతో సమస్యలను అణగదొక్కాలని చూస్తుంది. ప్రభుత్వం.రాష్ట్రంలోని సమస్యలు గాలికి వదిలి ముఖ్యమంత్రి, మంత్రులు ఊరేగుతున్నారు. సర్పంచుల కుంటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా, శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన సర్పంచులను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు. పల్లె ప్రగతి పేరిట మేము చేపట్టిన కార్యక్రమానికి తూట్లు పొడిచి నిధులు విడుదల చేయకుండా ఆపుతున్నారు అని ప్రభుత్వం పై మండిపడ్డారు.మాజీ సర్పంచ్ లను చూసి భయపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం,వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేయకుంటే మరో ఉద్యమం చేస్తాంఈ కార్యక్రమం లో మాజీ మండల సర్పంచ్ ల సంఘము అధ్యక్షులు మోహన్ గౌడ్, మాజీ సర్పంచ్ లు కోట రాములు, సతీష్, కాంతారావు, రవీందర్ రెడ్డి, రఘువర్ధన్ గౌడ్, శివ శంకర్ గౌడ్ పాల్గొన్నారు

## పాఠశాల వార్షికోత్సవ సభలో డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** హైదరాబాద్ అంబర్ పేట్ లోని నిత్య ఢిల్లీ కాన్సెప్ట్ స్కూల్ వార్షికోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి .గురువారం రవీంద్ర భారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య ఎంతో విలువైందని, విద్య ద్వారా ఏదైనా సాధించవచ్చని అన్నారు. డబ్బు కన్నా విద్య ముఖ్యం అని, అందుకే విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టిని సారించాలని చిన్నారెడ్డి సూచించారు. అనంతరం క్రీడల్లో విజేతులైన చిన్నారులకు ఆయన బహుమతులు అందజేశారు.నిత్య స్కూల్ యజమాని భాస్కర్ రెడ్డి చిన్నా రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పన్ను బకాయిలపై వడ్డీలో 90% మాఫీ

**- కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్**



**టీ మీడియా, మార్చి27, మేడ్చల్:**దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ , ఆస్తిపన్ను వసూల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల యందు టాక్స్ కలెక్షన్ సరళని పరిశీలించినారు, ముఖ్యంగా ఆస్తి పన్ను బకాయిలపై విధించబడిన వడ్డీలో 90% మాఫీ చేస్తూ, ఆస్తిపన్నుబకాయిదారులందరికీ వెసులుబాటు కల్పిస్తూ, అన్ని మున్సిపాలిటీలలో ఈ అవకాశం వర్తించేలా ఓ టి ఎస్ స్కీం ఉన్నదని ఈ అవకాశం 31.03.2025 వరకు మాత్రమే అమలులో ఉంటుంది. కావున ఆస్తి పన్ను బకాయిలు ఉన్నవారందరు మొత్తం ఆస్తి పన్నులు వెంటనే చెల్లించి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచిస్తూ మరియు ఇదివరకే బకాయి ఆస్తి పనులు వడ్డీతో సహా చెల్లించిన వారికి బకాయి వడ్డీ పై 90% మాఫీ చేయబడిన అమౌంటు రాబోయే ఆర్థిక సంవత్సరానికి అడ్వాన్స్ టాక్స్ కింద సర్దుబాటు చేయడం జరుగుతుందని ఈ సువర్ణ అవకాశాన్ని పట్టణ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, మున్సిపల్ మేనేజర్ బి లక్ష్మయ్య, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాలకు అండగా ఉంటా కూన శ్రీశైలం గౌడ



**టీ మీడియా, మార్చి 27, మేడ్చల్:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.మన కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అండగాఉంటుందన్నారు. నియోజకవర్గం అభివృద్దే నా ఆకాంక్ష అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మబండ వరకు బస్సులు



**టీ మీడియా, మార్చి 27, మేడ్చల్ :**గాజుల రామారం పట్టణ ప్రాంతవాసులకు విజ్ఞప్తి. సికింద్రాబాద్ నుండి గాజుల రామారం బస్సు లను ఎల్లమ్మబండ వరకు పొడ గించడబడినది. జీడిమెట్ల బస్ డిపో మేనేజర్ ఆంజనేయులుతెలిపారు అదేవిధంగా సికింద్రాబాద్ నుండి మొదటి బస్సు ఉదయం ఉ.గం.5.00 నుండి సుమారుగా ప్రతి 0.25 ని.లకు కలదు.చివరి బస్సు గం.20.25 ని.లకు కాలేదు. అదేవిదంగా ఎల్లమ్మబండ నుండి మొదటి బస్సు ఉ.గం.6.10 ని.లకు సుమారుగా ప్రతి 0.25 ని.లకు కలదు.చివరి బస్సు గం.21.35 ని.లకు కలదు. అని ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ వినియోగిచుకోగలరని మనవి చేశారు

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



**టీ మీడియా మార్చి 27 ,దేవరకద్ర :**పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. కౌకుంట్ల మండల కేంద్రంలోని జామియా మసీద్ సదర్ సాబ్ షేక్ అబ్దుల్ జాంగిర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి, ఉపవాస దీక్ష విరమింప చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఖురాన్ కంఠాస్తం చేసిన ఆఫీస్ సబ్ కు,మోజం సాబ్ లకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ క్రిష్టన్న, తుమ్మల శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు కేబీఆర్ గౌడ్, షబ్బీర్ అలీ, రెహమాన్, ఆఫీస్ సబ్ ఆరిఫ్, మోజం షాబ్ ఇంతియాజ్ ,బాబు జానీ, గౌస్ చాంద్ బాషా ఎండి రఫీ కరీం, నీలి ఆంజనేయులు, వెంకటన్న, నరసింహ, పుట్టపల్లి నాయకులు నరేందర్ గౌడ్ అధ్యక్షులు, కురుమూర్తి, రాములు, తిరుమలాపూర్ ముస్లిం సోదరులు మైనుద్దీన్, వాజిద్ అలీ, ముజీబ్, అవుకుంట ముస్లిం సోదరులు,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ కుటుంబానికి అండ

**౨మాజీ ఎంపీ.రావుల చంద్రశేఖర్ రెడ్డి**

**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఆటో యూనియన్ కార్మికుడు మహ్మద్ ఆఫీస్ తన కొడుకు మహ్మద్ సోయాక్ ఎనిమిది సంవత్సరాలు బాబుకు రెండు కాళ్ళ నరాల బలహీనత వల్ల రెండు కాళ్ళు నడవడం లేదు అట్టి వైద్య సహాయం కోసం మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన పెద్ద మనసుతో వారికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ ఉంగుళం తిరుమల్ గులాం ఖాదర్ ఖాన్, బీఅర్ఎస్ నాయకులు జనుంపల్లి బిచుపల్లి యాదవ్, గౌస్. గంధం పరంజ్యోతి, మహమ్మద్ వహీద్, మహమ్మద్ ఖాదర్, తోట శ్రీనివాసులు, పూడూరు మోహన్, ఆంజనేయులు, ఆటో యూనియన్ అధ్యక్షుడు తాతారాం తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించినమాజీ మంత్రి



**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం నాగవరం 10వ వార్డుకి చెందిన కమలమ్మ మరణించడం జరిగింది . ఇట్టి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి .మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్ , రమేష్ గౌడ్ , నాగన్న యాదవ్ , తిరుమల్ , మాజీ సర్పంచ్ సుధాకర్ , వెంకటేష్ గౌడ్ , పెద్ద ముక్కుల రవి , నరేష్ , హేమంత్ ముదిరాజ్ , చిట్యాల రాము , భాగ్యరాజ్, తోట శీను, లక్ష్మణ , శివ, యాదగిరి, నాగవరం నాయకులు , యువ నాయకులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ పొందిన మాజీ ఎంపిటిసి

**టీ మీడియా ,మార్చి 27, దేవరకద్ర:** డాక్టరేట్ పొందిన స్వచ్ఛంద సేవకులు దేవరకద్ర మాజీ ఎంపిటిసి ఉస్కిల్ల వెంకట్రాములు ని సన్మానించి అభినందించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. కొంత కాలంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో ముందుండి గత 10 సంవత్సరాలుగా రాజకీయాల్లో గాని సమాజసేవలో గాని ఎంతోమందికి నిస్వార్థంగా మానవత్వ హృదయంతో పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదివెందుకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తూ, యువతకు క్రీడలలో రాణించడానికి తనవంతుగా ఆర్థిక సాయం చేస్తూ, ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో ముందుండి సేవలందిస్తున్నటువంటి వ్యక్తిని గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ(జి హెచ్ పి యు) తమిళనాడు రాష్ట్రంలోని ఊటీ సిటీలో గల హెచ్.ఎ.డి.పిబిరిసోర్సు సెంటర్ ఫర్ ట్రైబల్ కల్చర్ హాల్లో ఉస్కిల్ల వెంకట్రాములు కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది.

## ముస్లిం లకు ఇఫ్తార్ విందు



**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలోని మైనార్టీ సోదరులకు 22వ వార్డు లోని ఈద్గా మస్జీద్ లో దావత్ ఎ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మెకానిక్ శ్రీను.మెకానిక్ శ్రీను మస్ జీద్ లో మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి అక్కడ ఉన్న వారి అందరిని కలిసి వారితో మాట్లాడుతూ అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ఈ పవిత్ర రంజాన్ మాసం మీకు ప్రత్యేకమైనదని దైవ ఆశీస్సులు మనందరిపై ఉండాలని ఆశిస్తూ మీరందరూ బాగుండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అనంతరం మెకానిక్ శ్రీను మైనారిటీ సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఈద్గా మజీద్ ఇమామ్ , వాజిద్ అలీ ఖాన్, మహమ్మద్,హరీఫ్, సమీర్, కాలీద్, జాహిర్,మహేష్, నిరంజన్, సత్తార్, రఫిక్, మతిన్, షాకీల్ షఫీ, లతీఫ్,జోహెబ్ , 22 వ వార్డు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

